ABN ఆంధ్రజ్యోతి

# ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టేషన్లలో అత్యున్నత ప్రమాణాలతో రక్షణ చర్యలు చేపట్టామని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. బాలానగర్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)లో శుక్రవారం 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మెట్రో నిర్మాణ సమయంలో, తర్వాతగానీ ఇప్పటి వరకు ఒక్క ప్రమాదం జరగలేదని, దీనికి ప్రతిష్ఠాత్మకమైన స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో అంతర్జాతీయంగా ఇచ్చే 'రోస్పా గోల్డ్' అవార్డులు



మాట్లాడుతున్న ఎన్వీఎస్ రెడ్డి

వరుసగా మూడేళ్లు సాధించామని తెలిపారు. అధునాతమైన సీబీటీసీ టెక్నాలజీని మొదటిసారిగా వినియోగించి, దేశంలో మిగిలిన మెట్రోలకు ఆదర్శవంతంగా నిలిచామన్నారు. ఇస్రోకి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్ఆర్ఎస్సీ భద్రతా చర్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే, కొత్త ఆవిష్కరణలతో దేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ.. భద్రతతో పాటు ఉద్యోగులు, సిబ్బంది శ్రేయస్సును కూడా ఈసారి భద్రతా వారోత్సవాల్లో జతచేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ఆర్ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

08/03/2025 | HYDERABAD MAIN I(Hyderabad Main_I) | Page : 8
Source : https://epaper.andhrajyothy.com